"అమ్మాయి బంగారం బొమ్మలా ఉంది. పేరు శోభ. మంచి కుటుంబం" నాన్న చెప్తున్నారు.

"నాకు వ్యక్తిగతంగాకొన్ని అభిప్రాయాలున్నాయి."

"ఏమిట్రాసీ అభిప్రాయాలు? పెళ్ళి చేసుకునే వయసు ఇప్పుడు చేసుకోకపోతే ఇంకెప్పుడు చేసుకుంటావ్?" నాన్న మందలించారు



# ముద్ర

## పురిజాల సుధాకర్

'స్థిరమైన మనస్తత్వం, వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి శీలాన్ని ప్రాణంగా భావించే స్త్రీ నాకు అర్ధాంగిగా కావాలి. అలాంటి అమ్మాయి తారసపడే వరకూ నా అన్వేషణ సాగుతుంది. నన్నర్థం చేసుకోండి నాన్నా" వీధిలోకి వచ్చేస్తూ అన్నాడు.

* * * *

మలిసంధ్యా సమయం.

బీచ్ జనంతో సందడిగా ఉంది.

జనం కాని చోటు చూసుకొని ఒంటరిగా కూర్చున్నాను.

కడలి తరంగాలతో పోటీ పడుతూ స్మృతుల తరంగాలు.

సుకుమార్.

సుమంలాంటి సున్నిత హృదయం గల సుకుమార్

తెల్లారేసరికి ప్రయాణమై పోయాడు.

పెళ్ళి చూపులకెళ్ళినవాడు, అమ్మాయిని చూసి వచ్చేస్తాడనుకున్నాను.

కాని "పెళ్ళి సెటిల్ అయింది. పదో తేదీనాడే పెళ్ళి. వెడ్డింగ్స్‌కు టైమ్ లేదు. స్టాఫ్ అందరినీ నీవే తీసుకురా. నా సెలవు ఎక్స్‌టెండ్ చేయించు" అని రాసాడు.

నేను పెళ్ళికి వెళ్ళలేదు. కొలీగ్స్ వెళ్ళారు.

ప్రాణ స్నేహితుడనై ఉండీ పెళ్ళికి రాలేదనే కోపంతో, నాతో మాటల మానేసాడు. వేరే కాపురం పెట్టాడు.

* * * *

భార్యా సమేతంగా సినిమా హాల్‌లో కనిపించాడు. నాకంతవరకు వాడి భార్యగా పరిచయం చేయలేదు. నన్ను చూసి ష్టన్ అయింది వాడి భార్య. నాకు సినిమా చూడాలనిపించలేదు. రూమ్‌కొచ్చేసాను. నా కళ్ళముందు ఆనాటి సంఘటన.

అరకు లోయ వెళ్ళాం క్లాస్ అందరం. అప్పుడు సుకుమార్ రాలేదు. మాకంటే ముందే ఇంటర్ స్టూడెంట్స్ వచ్చారు. యూనివర్సిటీ వాళ్ళు వచ్చారట, అని బిలబిలమంటూ అబ్బాయిలూ, అమ్మాయిలూ వచ్చారు మావద్దకి పరిచయం చేసుకున్నారు. సరదాగా తిరగడం మొదలెట్టారు మాతో కూడా!

ఆరోజు సంధ్యా సమయంలో, అరకుతోటలలో ఓ అమ్మాయి ఓ అబ్బాయి. నన్ను చూసి అబ్బాయి జోరుగా పారిపోయాడు. ఆ అమ్మాయి పైట సవరించుకొని పారిపోబోగా, గట్టిగా చెంపకాయ కొట్టాను. దగ్గరుండి తీసుకెళ్ళి వాళ్ళ మేడమ్‌కు అప్పచెప్పాను.

ఆ అపురూప సౌందర్యరాశి నా ప్రియ మిత్రుడి భార్య!

* * * *

ఆ రోజు సెలవు పత్రిక తిరగేస్తూన్నాను. అంతలో సైకిల్‌పై ఒక వ్యక్తి వచ్చాడు.

"సుకుమార్ రైలు కింద పడిపోయాడు. మీరు అర్జెంటుగా రండి"

ఆత్రుతగా వెళ్ళాం. సుకుమార్ శరీరం ఛిన్నాభిన్నం అయింది.

అసలు జరిగిన విషయం ముఖ్యమైన ఫైల్ కోసం మూడు గంటలపుడు ఇంటికొచ్చాడు. ఎదురింటి సుందరంతో తన భార్య — సుందరాన్ని చావగొట్టాడట — అర్ధాంగి భయంతో పుట్టింటి కెళ్ళిపోయింది. ఆ సంఘటన నాపై గాఢమయిన ముద్రవేసింది — సముద్రం ఘోషించింది బయలు పడ్డాను.